

యోగాతో ఒత్తిడి దూరం

◆ శారీరక, మానసిక ఆరోగ్యం ◆ కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

యోగాతో మానసిక ఒత్తిడిని దూరం చేసుకోవచ్చని కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్ తెలియజేశారు. అనంతపురం నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో శుక్రవారం నాడు ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎస్పీ గౌతమిసాలి, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, కమిషనర్ మేఘ స్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారంతా విద్యార్థులు, ప్రజలతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అందరూ ప్రతిరోజు యోగాసనాలు వేయడాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ విజయభాస్కర్ రెడ్డి, ఆర్డీవో జి.వెంకటేష్, డిపిఒ ప్రభాకర్ రావు, ఐసిడిఎస్ పీడీ బిఎస్ శ్రీదేవి, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బు కొఠారి, డిఎంహెచ్ఒ ఈబి.దేవి, డిఐపిఆర్ఒ గురుస్వామిశెట్టి, డిఎస్‌డిఒ షఫీ, ఆయుష్ సిబ్బంది కృష్ణవేణి, సీనియర్ వైద్యాధికారులు డా॥రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



యోగాసనాలు వేస్తున్న కలెక్టర్

ఆశలు రేకెత్తించి...

◆ జలాశయాల్లోకి చేరని నీరు ◆ తుంగభద్రకు ఆగిన ఇన్‌ఫ్లో



ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

సీజన్ ప్రారంభంలోనే మంచి వర్షాలు పడటంతో ఈసారి సాగునీటి కష్టాలుండవని అందరూ భావించారు. అయితే ఉన్న ఫలంగా వర్షాలు ఆగడంతో జలాశయాలకు నీరు చేరడం లేదు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు సాగు,తాగునీటిని అందించే ప్రధానమైన ప్రాజెక్టులు తుంగభద్ర, శ్రీశైలం జలాశయాలు. తుంగభద్ర నుంచి ఎగువ ప్రధాన కాలువ ద్వారానూ, శ్రీశైలం నుంచి హంద్రీనీవా ద్వారా నీరొస్తుంది. ఈనెల 12వ తేదీ వరకు తుంగభద్రకు ఇన్‌ఫ్లోస్ కొంత పెరిగినట్టు కనిపించాయి. నాలుగు వేల క్యూసెక్కుల వరకు ఉండేవి. ఇప్పుడు అవి 831 క్యూసెక్కులకు పడిపోయాయి. డ్యామ్‌లోనూ నీరు చాలా తక్కువగానే ఉంది. ప్రస్తుతం 5.70 టిఎంసిల నీరు మాత్రమే నీరుంది. కర్నాటక భద్ర నది ఎగువ భాగంలో వర్షాలు పడితేనే ఇన్‌ఫ్లోస్ పెరిగే అవకాశముంది. అది వస్తే తప్ప డ్యామ్‌కు నీరు రాదు. డ్యామ్‌కు నీరొస్తేనే అనంతపురం జిల్లాకు నీటి కష్టాలు తప్పవు. ఇక శ్రీశైలంలోనూ 37.25 టిఎంసిలు నీరుంది. తక్కువ నీరు ఉండటంతో హంద్రీనీవాకు నీరొచ్చే అవకాశాలు కనిపించడం లేదు.

జిల్లాలోని జలాశాయాలు ఖాళీయే..

జిల్లాలో ప్రధానమైనది పెన్నహోబిలం ప్రాజెక్టు. దీని నిలువ సామర్థ్యం 11.1 టిఎంసి అయితే ప్రస్తుతం 0.73 టిఎంసిలే నిలువ ఉంది. అంటే 6.6 శాతం మాత్రమే నీరుంది. ఈ ప్రాజెక్టు నుంచే తాగునీటి పథకాలు ఆధారపడి ఉన్నాయి. సత్యసాయి, శ్రీరామిరెడ్డి తాగునీటి ప్రాజెక్టులున్నాయి. వచ్చే నెల వరకు తాగునీటి ఇబ్బందులుండవు. మిడ్‌పెన్నార్ ప్రాజెక్టు నిలువ సామర్థ్యం 5.17 టిఎంసిలు అయితే 0.12 టిఎంసిలు మాత్రమే నీరు నిలువ ఉంది. 2.40 శాతం మాత్రమే ప్రాజెక్టులో నీరుంది. దీని తరువాత భైరవానితిప్ప ప్రాజెక్టు ఉంది. దీని నిలువ సామర్థ్యం రెండు టిఎంసిలు. కర్నాటకలో వచ్చిన వర్షాలకు కొంత నీరొచ్చి చేరింది. అయినా ఇప్పటికున్న నీరు. 0.72 టిఎంసి టిఎంసిలు నీరుంది. ఇలా జిల్లాలోని ప్రధానమైన ప్రాజెక్టులన్నింటిలోనూ నీరు లేదు.

గతేడాది నీరు లేక ఇబ్బందులు

2023లోనూ వర్షాభావంతో ప్రధాన ప్రాజెక్టులకు నీరు రాలేదు. తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువకు 26 టిఎంసిలు నీరు రావాల్సి ఉంటే 17.06 టిఎంసిలే నీరొచ్చింది. హంద్రీనీవా కూడా అదే స్థాయిలోనే నీరొచ్చింది. ఈ ఏడాది వర్షాలు అధికంగా రాకపోతే సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశముంది. 2023లో నీరు లేక ఆయకట్టు కిందనున్న రైతులు కూడా ఇబ్బందులు పడ్డారు. చెరువుల్లోనూ నీరు లేక వెళవెళబోతున్నాయి. తుంగభద్ర నుంచి వచ్చే నెలాఖరుగాని నీరొచ్చే అవకాశం కనిపించడం లేదు. సకాలంలో వర్షాలు మరింతగా వచ్చి జలాశయాల్లోకి నీరొస్తే బాగుంటుందని రైతులు, ప్రజలు భావిస్తున్నారు.

డంపింగ్ యార్డ్‌లో మళ్లీమంటలు

రక్షణ పరికరాలు లేకుండానే కార్మికులతో మంటలు ఆర్పే యత్నం



డంపింగ్‌యార్డులో మంటలను ఆర్పుతున్న కార్పొరేషన్ కార్మికులు

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన డంపింగ్ యార్డులో మళ్లీ మంటలు చెలరేగాయి. శుక్రవారం ఉదయం మంటలు వ్యాపించడంతో హెల్త్ ఆఫీసర్ విష్ణుమూర్తి పారిశుధ్య కార్మికులను వెంటబెట్టుకుని అక్కడికి వెళ్లారు. కార్మికులకు సరైన రక్షణ పరికరాలు లేకుండానే మంటలు ఆర్పేలా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీనిపై మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఏటీఎం నాగరాజు అభ్యంతరం తెలిపారు. మంటలు ఆర్పే సమయంలో డంపింగ్ యార్డులో వెలువడే విషవాయువులు పీల్చి కార్మికులు అస్వస్థత, అనారోగ్యాల పాలైతే దానికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. మూతికి మాస్కు, కాళ్లకు బూట్లు లేకుండా మంటల అర్పడం ఎలా సాధ్యం అన్నారు. సరైన రక్షణ పరికరాలు లేకుండా కార్మికులను తీసుకెళ్లడంపై కమిషనర్ మేఘ స్వరూప్ స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కార్పొరేషన్‌లో చాలామంది కార్మికులు అనారోగ్యంతో మత్యువాత పడ్డారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో కార్మికులకు రక్షణ పరికరాలు అందించి వారితో పనులు చేయించుకోవాలని సూచించారు.

అనంతపురం నగరానికి అరుదైన గౌరవం



రష్యాలో జరుగుతున్న బ్రిక్స్ దేశాల మేయర్ల సదస్సులో పాల్గొన్న అనంత మేయర్ వసీం

బ్రిక్స్ దేశాల మేయర్ల సమావేశంలో పాల్గొన్న అనంత మేయర్

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

రష్యాలోని కజాన్‌లో జరుగుతున్న బ్రిక్స్ దేశాల మేయర్ల సమావేశంలో అనంత కార్పొరేషన్ మేయర్ మహ్మద్ వసీం పాల్గొన్నారు. శుక్రవారం నాడు జరిగిన బ్రిక్స్ మేయర్స్ అసోసియేషన్ సమావేశంలో ఆయన పాల్గొని అనంతపురం గురించి మాట్లాడారు. ఇందులో 50 మంది పాల్గొనేందుకు అవకాశం రాగా, భారతదేశ నుంచి కేవలం ఐదుగురు మాత్రమే అవకాశం లభించింది. ఇంతటి అద్భుత అవకాశం లభించడంపై మేయర్ వసీం ఆనందం వ్యక్తం చేశారు. 5 వేల కిలోమీటర్ల కంటే దూరంగా ఉన్న రష్యా దేశం అనంతను గుర్తించి అవకాశం ఇవ్వడం అభినందనీయం అన్నారు. ఇది అనంతపురం నగరంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరి విజయంగా భావిస్తున్నాని తెలిపారు. అనంతపురానికి సంబంధించిన వారసత్వ సంపద గురించి తెలియజేయడానికి అంతర్జాతీయ స్థాయిలో తనకు అవకాశం దక్కడానికి గర్వపడుతున్నాని చెప్పారు. భారతదేశం, ఆంధ్రప్రదేశ్, అనంతపురంలో ఉన్న సంస్కతి, సాంప్రదాయాలను అంతర్జాతీయ స్థాయిలో వివిధ దేశాలకు చెందిన మేయర్లు, ప్రతినిధులకు తెలియజేసే అవకాశం తనకు లభించిందన్నారు. ఆయా దేశాల్లోని ప్రధాన నగరాల్లో జరిగిన అభివద్ధి, ప్రస్తుతం అవలంభిస్తున్న విధానాలను తెలుసుకునే అవకాశం దక్కిందన్నారు. పర్యావరణం, మొక్కల పెంపకానికి చేపట్టిన విధానాలను అనంతపురం నగరంలో కూడా అమలు చేయడానికి అవకాశం ఉందన్నారు. వివిధ దేశాల్లో పరిపాలన ఎలా ఉందో అవగాహన ఏర్పడిందన్నారు. అనంతపురం నగరం చరిత్ర, జిల్లాకు సంబంధించి పెనుగొండ, లేపాక్షి పలు అంశాలతో కూడినటువంటి పుస్తకాన్ని అందజేయగా ఆ పుస్తకాన్ని ఎవరైనా చదువుకోవడానికి బ్రిక్స్ లైబ్రరీలో అందుబాటులో ఉంచుతామని అక్కడి ప్రతినిధులు తెలిపారన్నారు. తనకు మేయర్‌గా అవకాశం కల్పించిన వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, అనంతపురం మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



రోడ్డు పక్కన సంచరిస్తున్న ఎలుగుబంటి

రాయదుర్గం పొలిమేరలో

ఎలుగుబంటి సంచారం

ప్రజాశక్తి-రాయదుర్గం

రాయదుర్గం పట్టణ పొలిమేరలోని జాతీయ రహదారి 544డి చెక్‌పోస్టు వద్ద ఎలుగుబంటి సంచారం కన్పించింది. గురువారం ఉదయం ఎలుగుబంటి అక్కడ సంచరిస్తుండాన్ని స్థానికులు చూశారు. అటుగా వెళ్తున్న ప్రయాణికులు, వాహనదారులు గుర్తించి వారి సెల్‌ఫోన్లో ఎలుగుబంటిని వీడియో తీశారు. నిత్యం ప్రయాణికులు వెళ్లే దారిలో ఎలుగుబంటి సంచరిస్తుండడంపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాయదుర్గం- కనేకల్ రహదారిపై వీరాపురం, ధర్మపురి అడవి ప్రాంతంలో కూడా రోడ్డు పక్కనే ఎలుగుబంట్లు ఇటీవల కన్పించాయి. ఎలుగుబంట్లకు అవసరమైన ఆహారం అటవీ ప్రాంతంలో లభించకపోవడంతో తరచూ అవి జనవాసాల్లోకి వస్తున్నాయి.

పురాతన ఆలయాన్ని సందర్శించిన అధికారులు



ఆలయ పరిసరాలను పరిశీలిస్తున్న అధికారులు

గుత్తి : పట్టణంలోని కోట ప్రాంతంలో వెలసిన పురాతన రామస్వామి ఆలయాన్ని పురావస్తు శాఖ అధికారులు శుక్రవారం సందర్శించారు. ఇందులో భాగంగా పురావస్తు శాఖ విజయవాడ డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజనీర్ వీరాంజనేయులు, అనంతపురం కన్వర్షన్ అసిస్టెంట్ పి.బాలకష్ణారెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పున:నిర్మాణానికి సహకరించాలని ఆలయ అభివృద్ధి కమిటీ నాయకులు పురావస్తు శాఖ అధికారులకు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో రామస్వామి అభివృద్ధి కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.శివప్రసాద్, ఎంకె.చౌదరి, నాయకులు శ్రీధర్, చక్రపాణి, దాసా రమేష్, శేషా, లక్ష్మణ్, పురావస్తు శాఖ సిబ్బంది షారోన్, సన్యాసినాయుడు, అమృత్‌కుమార్, కృష్ణచైతన్య, ఆంజనేయ, ప్రవీణ్, నరసింహులు పాల్గొన్నారు.


రైతు చంద్రమౌళి అవయవదానం

తాను చనిపోతూ ఇద్దరి జీవితాల్లో వెలుగులు



చంద్రమౌళి (పాతచిత్రం)

నార్పల : ఓ రైతు తాను మృతి చెంది ఇద్దరి జీవితాల్లో వెలుగు నింపాడు. వివరాల్లోకి వెళ్తే.. నార్పల మండలం బొందలవాడ గ్రామానికి చెందిన దుగ్గిమి చంద్రమౌళి ఇటీవల విద్యుదాఘాతంతో మృతిచెందిన విషయం తెలిసిందే. అయితే రైతు చంద్రమౌళి కుటుంబ సభ్యుల ఆమోదంతో ఆయన కళ్లను ఎల్‌వి కంటి ఆసుపత్రికి దానం చేశారు. దీంతో చంద్రమౌళి మరణించినా మరో ఇద్దరికి వెలుగు నింపినట్లు అయింది.



చంద్రబాబుకు బొకే అందజేస్తున్న రామలింగారెడ్డి

శభాష్ రామలింగారెడ్డి..

భుజం తట్టి ప్రోత్సహించిన సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

'శభాష్ రామలింగారెడ్డి.. కోడుమూరు ఎమ్మెల్యే గెలుపులో కీలకపాత్ర పోషించావ్..' అంటూ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డిని సిఎం చంద్రబాబు వెన్నుతట్టి ప్రోత్సహించారు. ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం సందర్భంగా శుక్రవారం అమరావతి అసెంబ్లీలో సిఎం చంద్రబాబును రామలింగారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శింగనమల నియోజకవర్గంలోని పలు విషయాలపై చర్చించారు. ముఖ్యంగా ఎన్నికల ముందు రామలింగారెడ్డి పార్టీ అధిష్టానం కర్నూలు జిల్లా కోడుమూరు సమన్వయ కర్తగా నియమించింది. దీంతో కోడుమూరు ఎమ్మెల్యే గెలుపులో రామలింగారెడ్డి ప్రముఖ పాత్ర పోషించారు. దీంతో అధిష్టానం ఆదేశాలను తూచా తప్పకుండా పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేశానని వివరించారు. దీంతో మీ కృషిని మరువలేమని, మీ సేవలను త్వరలోనే గుర్తిస్తామని చెప్పినట్లు రామలింగారెడ్డి తెలిపారు.

..అను నేను..!

◆ అసెంబ్లీలో ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం

సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన ఎమ్మెల్యేలు రాష్ట్ర అసెంబ్లీలో బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు సంబంధించి 14 నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు అందరూ శుక్రవారం నాడు ప్రమాణస్వీకారం చేశారు. ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్యచౌదరి వీరిచేత ప్రమాణం చేయించారు. అనంతరం సభ్యులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముందుగా మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్ యాదవ్, సవితమ్మలు ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తరువాత ఎమ్మెల్యేలు అక్షర వరుస క్రమంలో ఒక్కొక్కరుగా ప్రమాణస్వీకారం చేశారు. ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆయా నియోజకవర్గాల్లో వారి అభిమానులు సంబరాలు చేసుకున్నారు.

ప్రజాశక్తి-అనంతపురం యంత్రాంగం

ఉరవకొండ



పయ్యావుల కేశవ్

ధర్మవరం



సత్యకుమార్ యాదవ్

పెనుకొండ



సవితమ్మ

హిందూపురం



నందమూరి బాలకృష్ణ

రాప్తాడు



పరిటాల సునీత

కదిరి



కందికుంట వెంకటప్రసాద్

పుట్టపర్తి



పల్లె సింధూర రెడ్డి

మడకశిర



ఎంఎస్.రాజు

రాయదుర్గం



కాలవ శ్రీనివాసులు

అనంతపురం



దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్

శింగనమల



బండారు శ్రావణిశ్రీ

తాడిపత్రి



జెసి.అస్మిత్‌రెడ్డి

కళ్యాణదుర్గం



అమిలినేని సురేంద్రబాబు

గుంతకల్లు



గుమ్మనూరు జయరాం

హెల్త్‌ఆఫీసర్‌ను సస్పెండ్ చేయాలి : కెవిపిఎస్


డిఎంహెచ్‌ఓకు వినతిపత్రం సమర్పిస్తున్న కెవిపిఎస్ నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

మున్సిపల్ మహిళా కార్మికుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతోపాటు కార్మికుల చనిపోతున్నా పట్టించుకోని హెల్త్ ఆఫీసర్ విష్ణుమూర్తిని వెంటనే సస్పెండ్ చేయాలని కెవిపిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, డిఎంహెచ్‌ఓకు వేర్వేరుగా వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ గౌరవాధ్యక్షులు ప్రకాష్, జిల్లా అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ మున్సిపల్ మహిళా కార్మికుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న హెల్త్‌ఆఫీసర్ విష్ణుమూర్తిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే అనారోగ్యంతో కార్మికులు చనిపోతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఎంబిబిఎస్ డాక్టర్ అని కదూ చూడకుండా నగరపాలక సంస్థలో ఎంత కావాలో అంత దోచుకుంటున్నాడని ఆరోపించారు. అంతేగాకుండా ఆయన సొంతూరు తాడిపత్రిలో సొంత క్లినిక్ ఏర్పాటు చేసుకుని కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. కావున వెంటనే హెల్త్‌ఆఫీసర్ విష్ణుమూర్తిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకు కమిషనర్ మేఘస్వరూప్ స్పందిస్తూ వెంటనే విచారించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అక్కులప్ప, జిల్లా సహాయ కార్యదర్శి జీవరత్నం, నగర నాయకులు నాగేంద్ర, సత్తి, రమేష్, వలి, రవి, గోపీ, చంద్ర, రాజు, తదితరులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు

కలెక్టర్ వినోద్‌కుమార్


సమావేశంలో పాల్గొన్న వైద్యాధికారులు

ప్రజాశక్తి-అనంతపురం

గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత (పిసిపిఎన్‌డిటి యాక్ట్) చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన పిసిపిఎన్‌డిటి యాక్ట్ అమలుపై జిల్లాస్థాయి మల్టీమెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి స్కాన్ సెంటర్ నిర్వాహకులు పిసిపిఎన్‌డిటి యాక్ట్ పక్కాగా అమలుకు వైద్య ఆరోగ్యశాఖ చర్యలు చేపట్టాలన్నారు. స్కాన్ సెంటర్లలో పని చేసే డాక్టర్లు, ఇతర సిబ్బందికి పిసిపిఎన్‌డిటి యాక్ట్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆడైనా.. మగైనా ఒకటే అను విషయాన్ని ప్రజలందరికీ అవగాహన కల్పించాలన్నారు. స్కానింగ్ అనేది కేవలం కడుపులో పెరుగుతున్న బిడ్డ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడానే తప్ప, ఆడ, మగ అని తెలుసుకోవడానికి కాదు అన్నారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి ఏ స్కానింగ్ సెంటర్‌లో అయినా లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా విషయాలపై రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, సినిమా హాళ్లు, తదితర పబ్లిక్ ప్రాంతాల్లో ఈ చట్టంపై అవగాహన కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఇబి.దేవి, ఆర్‌డిటి సంస్థ హెల్త్ డైరెక్టర్ సిరప్ప, పిసిపిఎన్‌డిటి నోడల్ అధికారి యుగంధర్, మాస్ మీడియా అధికారి ఉమాపతి, ఉప డెమో త్యాగరాజు, గంగాధర్, వేణుగోపాల్, లీగల్ అడ్వైజర్ ఆశారాణి, వెంకటేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

పాముకాటుతో రైతు మృతి


మృతిచెందిన లక్ష్మీకాంతరెడ్డి

గుంతకల్లు రూరల్ : మండల పరిధిలోని దోనిముక్కల గ్రామ సమీపంలో వ్యవసాయ సాగు చేస్తున్న రైతుకు పాముకాటు వేయడంతో మృతిచెందిన ఘటన చోటు చేసుకుంది. బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. రైతు లక్ష్మీకాంతరెడ్డి (62) రోజువారీగా తోటలో వ్యవసాయం చేసేందుకు వెళ్లాడు. ఇందులో భాగంగా కరివేపాకు తోటలో పంటను క్రాఫింగ్ చేస్తుండగా పాము కాటు వేసింది. వెంటనే గమనించి ద్విచక్ర వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చాడు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తనకు పాము కాటు వేసినట్లు భార్యకు ఫోన్ ద్వారా తెలియజేశారు. అయితే భార్య వచ్చేలోపు చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతిచెందాడు. రూరల్ పోలీస్‌స్టేషన్‌లో

ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం

రాయదుర్గం రూరల్ : మండల పరిధిలోని రాయంపల్లి గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత గర్భ కోశ చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్య నిర్వహణ అధికారి, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ 90శాత కచ్చితత్వంతో పెయిదూడల పుట్టుకనుద్దేశించి లింగ నిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేసే పథకం ప్రాచుర్య నిమిత్తం శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పశువైద్యాధికారి సూర్యనారాయణరెడ్డి, పశుసంవర్ధక సహాయకులు రాజశేఖర్, రమేష్, రాఘవేంద్ర, రాజు, రూప, దయానంద, అజీమ్, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలి

బెలుగుప్ప : మండలంలోని ప్రతిగ్రామంలో సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించి సక్రమంగా విధులు నిర్వహించాలని ఎంపిడిఒ సుబ్బరాజు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో డిజిటల్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు తీర్చేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి మాధవరెడ్డి, డిజిటల్ అసిస్టెంట్లు సంజీవరాయుడు, చంద్రమోహన్, రాజు, ఝాన్సీ, రాధా, హారిక, జగదీశ్వర్‌నాయక్, అక్రమ్‌బాషా, రాజేష్, గంగేశ్వర్, మురళీధర్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

కస్తూరిబా పాఠశాల తనిఖీ

ప్రజాశక్తి-కణేకల్లు

కణేకల్లులోని కస్తూరిబా పాఠశాలను కలెక్టర్ వినోద్‌కుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా విద్యార్థినులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తర్వాత ప్రతిగదినీ పరిశీలించారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎస్ఓ మంజులను కోరారు. దీంతో వర్షం నీరు వస్తే పాఠశాల చుట్టూ నీరు చేరుతోందని, రోడ్డు వరకు మట్టి వేయించాలని కోరారు. అంతేకాకుండా కేవలం ఐదు గదులు మాత్రమే ఉండటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఎస్ఓ కోరడంతో వెంటనే సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం 4వ సచివాలయం వద్ద మొక్కలు నాటారు. అక్కడి నుంచి చిక్కనేశ్వర ఆలయం వద్ద ఓ వీధిలో నిర్వహిస్తున్న డ్రై డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి ఓబులు, అసిస్టెంట్ మలేరియా అధికారి సత్యనారాయణ, ఆర్డిఓ రాణీసుష్మిత, తహశీల్దార్ ఇందిర, ఎంపిడిఓ గూడెప్ప, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఎవిఆర్ పాఠశాల ముందు ఎస్ఎఫ్ఐ ధర్నా

పుస్తకాల గది సీజ్



ఆందోళన చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-గుత్తి

నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న గుత్తి ఆర్ఎస్‌లోని ఎవిఆర్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం స్థానిక ఎవిఆర్ పాఠశాల ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సి.రమేష్, టిఎస్ఎఫ్ నాయకులు రవి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పాఠశాలను నిర్వహిస్తున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి, విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేలకు వేలు ఫీజులను వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అంతేగాకుండా పాఠశాలలో పుస్తకాలను విక్రయించరాదని నిబంధనలు ఉన్నప్పటికీ.. ఏవీఆర్ పాఠశాలలో పెద్ద ఎత్తున ఏవీఆర్ పాఠశాల పేరుతో ప్రింట్ చేసిన పుస్తకాలు, బ్యాగులను గదిలో నిల్వ ఉంచి అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. మండల వ్యాప్తంగా పలు పాఠశాలల్లో అనుమతులు లేకుండా వసతి గృహాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. అనుమతులు లేని వాటిని మూసివేయాలని డిమాండ్ చేశారు. సమాచారం తెలుసుకున్న మండల విద్యాధికారి బి.రవి నాయక్ పాఠశాలను పరిశీలించి పుస్తకాల గదిని తనిఖీ చేశారు. ఆ గదిని సీజ్ చేసేందుకు తహశీల్దార్ బి.భారతి, ఎంపిడిఒ శ్రీనివాసులుకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. ఎంఈఓ, బి.రవినాయక్, ఎంపిడిఒ కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ అధికారి ఆర్.రాజేంద్రప్రసాద్,వీఆర్వో పవిత్ర సమక్షంలో పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలను పంచనామా చేసి గదిని సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బాలాజీ, ధన, వినయ్, అనిల్, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.


జెఎన్‌టియులో యోగా గురువును సన్మానిస్తున్న విసి శ్రీనివాసరావు

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

అంతర్జాతీయ యోగా దినోత్సవంలో వక్తలు

ప్రజాశక్తి-అనంతపురం

రోజూ యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా పొందవచ్చని జెఎన్‌టియు ఉపకులపతి జివిఆర్.శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం అనంతపురం జెఎన్‌టియు స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఇంటర్ నేషనల్ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. అనంతరం యోగా గురువు పి.మల్లికార్జున యోగాసనాలను వేయించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ సి.శశిధర్, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.వి.సత్యనారాయణ, స్పోర్ట్స్ కౌన్సిల్ జోజిరెడ్డి, పి.ఆర్.భానుమూర్తి, మాజీ రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్య, ఎ.పి.శివకుమార్, జి.మమత, తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల ఆడిటోరియం మైదానంలో..

ప్రభుత్వ మెడికల్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం మెడికల్ కళాశాల ఆడిటోరియం మైదానంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మాణిక్యరావు మాట్లాడుతూ మన దైనందిన జీవితంలో యోగాను ఒకభాగం చేసుకోవాలన్నారు. మనతోపాటు సమాజంలోని అందరినీ యోగాకు సంసిద్ధత చేయాలన్నారు. అనంతరం యోగా శిక్షకులు మారుతీప్రసాద్, హార్ట్‌ఫుల్ నెస్ మెడిటేషన్ యోగా శిక్షకులు డాక్టర్ శంకర్ నారాయణ, ప్రాణాయామ యోగ శిక్షకులు ముద్దూరి నాని పర్యవేక్షణలో యోగాసనాలు చేయించారు. ఈ కార్యక్రమంలో పెద్దాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కెఎస్ఎస్ వేంకటేశ్వరరావు, మెడికల్ కళాశాల ప్రొఫెసర్లు తెలుగు మధుసూదన్,ఉమామహేశ్వరరావు, ఉమెన్స్ హాస్టల్ వార్డెన్ ప్రొఫెసర్ సుచిత్ర శౌరి, మెన్స్ హాస్టల్ వార్డెన్ గాలేటి చంద్రశేఖర్, ఆర్ఎంఓలు పద్మజ, హేమలత, సునీత, భాస్కర్‌నాయక్, వరదరాజులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆదిరెడ్డి పరదేశీనాయుడు, నర్సింగ్ సూపరింటెండెంట్ రజని, ఫిజికల్ డైరెక్టర్ నరసింహనాయక్, నర్సులు సంఘం ప్రెసిడెంట్ శ్రీదేవి, సుజిత పాల్గొన్నారు.

అనంతపురం : స్థానిక రాజీవ్‌కాలనీలోని మాస్టర్ మైండ్స్ పాఠశాలలో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులతో యోగాసనాలను వేయించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ గౌసియాభాను యోగా ఆవశ్యకతపై వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

అలాగే అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని వివేకానంద యోగ కేంద్రం, యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపులో యోగా నేర్చుకున్న విద్యార్థులకు పోలీస్ పరేడ్ మైదానంలో కలెక్టర్ వినోద్‌కుమార్ బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. బహుమతులు పొందిన వారు లాస్య, విజయారెడ్డి, సుదీర్షారెడ్డి, సుమన, విశ్వాని, బ్రహ్మణి, శ్రావ్య, యజ్ఞరూప్ యాదవ్, విగ్నేష్, వినయ్ ఉన్నారు.

గుత్తి : గుత్తిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక న్యాయస్థానాల ప్రాంగణంలో యోగా గురువు కృష్ణ సమక్షంలో ఎడిజే ఎం.శ్రీహరి, సీనియర్ సివిల్ జడ్జి ఎం.కాశీ విశ్వనాథ చారి, న్యాయవాదులు, కోర్టుల అధికారులు, సిబ్బంది యోగా చేశారు. గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో యోగా గురువు భార్గవి అధ్యాపకులు, దాదాపు వెయ్యి మంది విద్యార్థులచే యోగాసనాలు నిర్వహించారు. కార్యక్రమంలో గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ వీకే. పద్మావతమ్మ, ప్రిన్సిపాల్ డాక్టర్ సురయ, ఎన్ఎస్ఎస్ అధికారి రాజేష్, పీడీ జోయల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని బేతాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి ప్రవీణ్ కుమార్, సూపర్వైజర్లు ఆరోగ్య కార్యకర్తలు సిబ్బంది యోగాసనాలు చేశారు.

పుట్లూరు : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో శుక్రవారం ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం రాయదుర్గంలోని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయంలో పదిరోజుల యోగా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ సంచాలకులు బికె.యోగేశ్వరి, రాజేంద్రప్రసాద్, అనంతశెట్టి, గోవింద, మహేష్, విశ్వనాథ్, నాగరాజు, కమలాక్షి సరస్వతి, మాధవి, జయమ్మ, ఉమా, తదితరులు పాల్గొన్నారు.

వజ్రకరూరు : యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని యోగా గురువు వెంకట్ సూచించారు. ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉరవకొండ పోలీస్ స్టేషన్ ప్రాంగణంతోపాటు మండల పరిధిలోని చిన్నముష్టూరు ఆదర్శ పాఠశాలలో అధికారులు, విద్యార్థులు యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి పుష్ప, పాస్టర్ సురేష్‌బాబు, ఆయుష్ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి యోగా గురువులు నాగమల్లి ఓబులేసు, చంద్రశేఖర్, సునీత, సృజన, సిహెచ్‌ఓలు నాగరంగయ్య, హిమబిందు, ఎడ్యుకేటర్ ఎస్ఎండి.షఫీ, ప్రిన్సిపాల్ ప్రాశస్త్య కుమారి, సూపర్‌వైజర్ శేఖర్, భగవాన్‌దాస్, హెల్త్ అసిస్టెంట్ రాఘవేంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

కమ్యూనిటీ హెల్త్‌ఆఫీసర్ గంగాధర్


ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది, విద్యార్థులు

ప్రజాశక్తి-శింగనమల

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని కమ్యూనిటీ హెల్త్‌ఆఫీసర్ గంగాధర్ పిలుపునిచ్చారు. మలేరియా మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని పెరవలి గ్రామంలో విద్యార్థులతో కలిసి వైద్యసిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉంటే దోమలకు ఆవాసాలుగా మారి రోగాలు బారిన పడే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా దోమలు కుట్టకూడదన్నారు. కావున దోమతెరలు వాడాలన్నారు. రాత్రిళ్లు వేపాకు పొగ వేసుకోవాలన్నారు. జ్వర బాధితులు ఎవరైనా ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు నాగరాజు, అనూష, ఆశాబీ, ఆశాలు లక్ష్మీదేవి, నాగవేణి, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జి.నాగభూషణం


కమిషనర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి-గుత్తి

మున్సిపాలిటీ పరిధిలో పని చేస్తున్న కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిఐటియు అనుబంధ ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జి.నాగభూషణం డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. 60 ఏళ్ల పేరుతో తొలగిస్తున్న కార్మికుల కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలన్నారు. కార్మికులకు సంక్రాంతి కానుక రూ.వెయ్యి ఇవ్వాలని కోరారు. గుత్తి మున్సిపాలిటీలోని జనాభాకు సరిపడా కార్మికుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. కోవిడ్ సమయంలో పనిచేసిన కార్మికులను తిరిగి యథావిధిగా కొనసాగించాలన్నారు. చెత్త తరలించే వాహనాలకు మరమతులు చేయించాలన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు పని మార్పు చేయాలన్నారు. సచివాలయాల పరిధిలో కార్మికుల సౌకర్యార్థం మంచినీరు, మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలన్నారు. ఇపిఎఫ్, ఇఎస్ఐలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుత్తి మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు కె.సూర్యనారాయణ, ఎన్.రామాంజనేయులు, నాయకులు మహేష్, బాలు, సుంకన్న, ఇంజనీరింగ్ కార్మికుల యూనియన్ నాయకులు రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ డ్రైడేను పాటించాలి


డ్రైడేపై అవగాహన కల్పిస్తున్న వైద్యసిబ్బంది

ప్రజాశక్తి-నార్పల

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ఎంపిడిఓ రాముడు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో డాక్టర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్, స్ప్రేయింగ్ చేయించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇళ్లతోపాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తద్వారా రోగాలను దరిచేరవన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు కృష్ణయ్య, నారదరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సూపర్‌వైజర్ ఆకులప్ప, మునిరెడ్డి, ఆరోగ్య సచివాలయ సిబ్బంది, ఐకెపి సభ్యులు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు : మండల కేంద్రంలోని 20 పంచాయతీల్లో శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా నీటి నిల్వ ప్రాంతాలు, నీటి ట్యాంకుల్లో వేస్ట్ ఆయిల్ చల్లించారు. కాలువల్లో పూడిక తీయించారు.

నిర్మాణాత్మకమైన ప్రతిపక్ష పాత్రను పోషిస్తాం

మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి


విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-వజ్రకరూరు

2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజల తీర్పును గౌరవిస్తున్నామని.. భవిష్యత్తులో నిర్మాణాత్మకమైన ప్రతిపక్ష పాత్రను పోషిస్తామని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉరవకొండ నియోజకవర్గానికి సంబంధించి దశాబ్దాల కాలంగా క్యాబినెట్ మంత్రి పదవి రాలేదన్నారు. ప్రస్తుతం పయ్యావుల కేశవ్ రాష్ట్ర ఆర్థిక మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టడం అభినందిస్తున్నామన్నారు. నియోజక వర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తున్నా మన్నారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు వీరన్న, నరసింహులు, శ్రీనాథ్‌రెడ్డి, సుశీలమ్మ, తిప్పయ్య, బసవరాజు, సోమశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

పెద్దాసుపత్రి వద్ద అన్నదానం


అన్నదానం చేస్తున్న టిడిపి కార్యకర్తలు

అనంతపురం కార్పొరేషన్ : అనంతపురం అర్బన్ ఎమ్మెల్యేగా దగ్గుపాటి ప్రసాద్ శుక్రవారం అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఎదుట టిడిపి నాయకులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు ఓంకార్‌రెడ్డి, ఇస్మాయిల్, లింగారెడ్డి, సురేష్, చాపల హరి, కృష్ణం రమ్మ, నరేష్, జోయ నరేష్, ఇబ్రహీం, ఆది, బ్రహ్మ, విజయ్‌కుమార్, ప్రిన్స్ రఘు, మహేష్, నవోదయ విజయ్ కుళ్లాయప్ప, సాయిబాషా, తదితరులు పాల్గొన్నారు.

సంపద మహిళా కోఆపరేటివ్ బ్యాంకు ఏర్పాటు


హర్షం వ్యక్తం చేస్తున్న విశాల ఫెర్రర్, మహిళలు

ప్రజాశక్తి-నార్పల

మండల కేంద్రంలోని ఆర్‌డిటి కార్యాలయ సమీపంలో శుక్రవారం శ్రీ సంపద మహిళా కోఆపరేటివ్ బ్యాంకు ఏర్పాటు చేశారు ఈ బ్యాంకును ఆర్డీటీ మహిళా విభాగం డైరెక్టర్ విశాల ఫెర్రర్, రీజినల్ డైరెక్టర్ లక్ష్మణరావు, ఏరియా టీమ్ లీడర్ రామాంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు దాదాపుగా 1982 సంవత్సరం నుంచి మహిళా సంఘాల్లో ఉంటూ పొదుపు కడుతున్నారన్నారు. నార్పల మండలంలో 175 గ్రూపుల్లో 2020 మంది మహిళలు పొదుపు చేసుకుంటూ శ్రీ సంపద మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు, పరపతి సంఘం లిమిటెడ్ పేరుతో బ్యాంకు ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమన్నారు. ఈ బ్యాంకులో 15 మంది బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు ఉన్నారు. బ్యాంకుకు అధ్యక్షులుగా నడిమిదొడ్డి రమాదేవి, ఉపాధ్యక్షులుగా తుంపెర రమణమ్మ, వైస్ ప్రెసిడెంట్ నాగలింగమ్మ ఉన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల బడిబాట


యోగా చేస్తున్న అంగన్వాడీలు, చిన్నారులు

గుమ్మఘట్ట : మండలంలోని సిరిగెడ్డ గ్రామంలోని అంగన్వాడీ రెండు సెంటర్ల పరిధిలోని అంగన్వాడీలు, ఆయాలు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ బడులపై అవగాహన కల్పించారు. అనంతరం 30 మంది విద్యార్థులను సర్టిఫికెట్లు అందజేసి 1వ తరగతిలో చేర్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు జయలక్ష్మి, శాంతమ్మ, ఆయాలు గంగమ్మ, లక్ష్మి, గ్రామస్తులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రం తనిఖీ

నార్పల : మండల పరిధిలోని నిలువురాయి గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని ఐసిడిఎస్ సిడిపిఒ భారతి, సూపర్‌వైజర్ సునాళిని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా కేంద్రం పనితీరు, టిహెచ్‌ఆర్ పంపిణీ వివరాలను లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాలకు వెళ్లే పిల్లలకు ప్రీస్కూల్ సర్టిఫికెట్లను వారి తల్లిదండ్రులకు అందజేయాలని సూచించారు. అనంతరం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని తల్లులతో యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, చిన్నారులు, తల్లిదండ్రులు గర్భిణులు పాల్గొన్నారు.


చిన్నారికి సర్టిఫికెట్ అందజేస్తున్న అంగన్వాడీలు



ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

విత్తన దుకాణాల్లో తనిఖీలు

అనంతపురం : అనంతపురం విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ ఎస్.మాసూమ్‌బాషా ఆదేశాల మేరకు అధికారులు జె.వాసుప్రకాష్, వ్యవసాయాధికారి పి.ఫణీంద్రనాథ్ రెడ్డి, సిబ్బంది గార్లదిన్నె మండలంలోని విత్తన దుకాణాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా గార్లదిన్నె మండలంలోని న్యూ నందినీ సీడ్స్, అమృత సీడ్స్ దుకాణాలను పరిశీలించి భౌతిక నిల్వలు, స్టాకు వ్యత్యాసాల్లో తేడాలు ఉండటంతో తదుపరి చర్యలకు ఆదేశించారు.

రైల్వే లైన్ కోసం వినతి


ఎంపీకి బొకే అందజేస్తున్న చంద్రశేఖర్

వజ్రకరూరు : ఉరవకొండ రైల్వేలైన్ కోసం కృషి చేయాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణను కలిసి మండల జనసేన పార్టీ కన్వీనర్ చంద్రశేఖర్ కోరారు. ఈమేరకు శుక్రవారం అనంతపురంలోని ఎంపీ స్వగృహంలో కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉరవకొండ మీదుగా అనంతపురం రాయదుర్గం రైల్వేస్టేషన్లను కలుపుతూ రైల్వేలైన్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదన ఉండేదని ఎంపీకి వివరించారు. ఇందుకు ఎంపీ స్పందిస్తూ ఉరవకొండ మీదుగా వెళ్లే రైల్వేలైన్ ప్రతిపాదనను కేంద్ర రైల్వే శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.